జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

PUBLISH IN HYDERABADH | సంపుటి : 01 సంచిక : 210 | SANDESHAM TIMES | శుక్రవారం 26 - 12 - 2025 | SANDESHAM TIMES TELUGU DAILY


Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

## 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

### పది సూత్రాలను పది మిషన్లుగా అమలు చేయాలని అధికారులకు ఆదేశం



**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :** స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్య సాధన కోసం రూపొందించిన పది సూత్రాలను పది మిషన్లుగా స్వీకరించి పనిచేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. పాలనలో వేగాన్ని పెంచి, ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు ప్రతి ప్రభుత్వ శాఖ పనితీరును తెలిపే ప్రత్యేక సూచికలను (ఇండికేటర్లు) సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. సచివాలయంలో ఇవాళ ఆయన స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు, పది సూత్రాల అమలుపై నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే అత్యంత ప్రాధాన్యతాంశమని స్పష్టం చేశారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఉద్యోగాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని సూచించారు. జీరో పావర్టీ మిషన్‌లో భాగంగా రాష్ట్రంలోని 30 లక్షల పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా కలిగే ప్రయోజనాన్ని అంచనా వేయాలని, ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు. నీటి భద్రతను కీలక

మిగతాది 2 లో...

- స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనపై సీఎం చంద్రబాబు సమీక్ష
- 20 లక్షల ఉద్యోగాల కల్పనే మొదటి ప్రాధాన్యత అని స్పష్టీకరణ
- నీటి భద్రత, వ్యవసాయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన
- 'మేడ్ ఇన్ ఆంధ్ర' బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తం చేయాలని దిశానిర్దేశం



## ఇదే నా శపథం

### నేను రాజకీయాల్లో ఉన్నంత వరకు కల్వకుంట్ల కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వను..

- కొడంగల్ బిడ్డగా ఇదే గడ్డ మీది నుంచి చెబుతున్నా నని సవాల్....
- బీఆర్ఎస్ గతం కాంగ్రెస్ భవిష్యత్తు అన్న రేవంత్ రెడ్డి
- కేసీఆర్ నన్ను జైలుకు పంపించి నా కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టాడని వ్యాఖ్య

**తెలంగాణ, సందేశం టైమ్స్ :** కొడంగల్ బిడ్డగా ఇదే గడ్డ మీది నుంచి ఒక మాట చెబుతున్నానని, తాను రాజకీయాల్లో ఉన్నంత వరకు కేసీఆర్ సహా కల్వకుంట్ల కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వనని, ఇదే తన శపథమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన సర్పంచ్‌ల సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ, కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి రానివ్వనని, ఇదే తన సవాల్ అన్నారు. ఇక బీఆర్ఎస్ గతమేనని, భవిష్యత్తు కాంగ్రెస్ మాత్రమే అన్నారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 80కి పైగా సీట్లు సాధిస్తుందని, నియోజకవర్గాల పునర్విభజన జరిగి 153 అయితే 100కు పైగా స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. "రాసిపెట్టుకోండి. రెండోసారి కాంగ్రెస్ పాలనను తీసుకువస్తాం. ఇదే నా సవాల్" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. పదేళ్లలో కేసీఆర్ ఏ ప్రాజెక్టును పూర్తి చేయలేదని ముఖ్యమంత్రి విమర్శించారు. కేసీఆర్ తనను జైలుకు పంపించాడని, తన కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టాడని రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ తనపై విమర్శలు చేస్తూ తోలు తీస్తానని హెచ్చరించారని, కానీ మా సర్పంచ్‌లు చింతమడకలో

మిగతాది 2 లో...

## టీటీడీలో అక్రమాలను వెలికితీస్తున్నాం

### జగన్ పాలనలో తిరుమలలో ఘోరాలు జరిగాయన్న మంత్రి జనార్దన్ రెడ్డి

- లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడటంపై తీవ్ర విమర్శలు
- టీటీడీలో గత ప్రభుత్వ అక్రమాలను ప్రక్షాళన చేస్తున్నామన్న మంత్రి
- కూటమి ప్రభుత్వ పనితీరుకు ప్రజల నుంచి అపూర్వ స్పందన
- పెట్టుబడిదారులను భయపెట్టేలా ప్రతిపక్షం తీరు ఉందని ఆరోపణ
- సంక్రాంతి నాటికి రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లే లక్ష్యం

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :** గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో పవిత్ర తిరుమల క్షేత్రంలో అనేక అక్రమాలు,

మిగతాది 2 లో...



## ప్రధాని అభ్యర్థిగా ప్రియాంక గాంధీ పేరు

- కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ గందరగోళంలో ఉంటుందన్న బీజేపీ అధికార ప్రతినిధి
- ఐఎన్ఎస్ అంటే 'ఐ నీడ్ కన్ఫ్యూజన్' అంటే బాగుంటుందని వ్యాఖ్య
- రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలలో కాంగ్రెస్ గ్రూపులు ఉన్నాయన్న పూనవాలా

**జాతీయం, సందేశం టైమ్స్ :** కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రియాంక గాంధీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఉండాలనే చర్చపై బీజేపీ స్పందించింది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ గందరగోళంలో ఉంటుందని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనవాలా విమర్శించారు. ఐఎన్ఎస్ అంటే సాధారణంగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అని కానీ ఈ పేరు కంటే 'ఐ నీడ్ కన్ఫ్యూజన్' అనే పేరు ఆ పార్టీకి బాగా సరిపోతుందని ఎద్దేవా చేశారు. జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీలో ముఠా రాజకీయాలు కనిపిస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా షెహజాద్ పూనవాలా పలు అంశాలను ఉదహరించారు. రాజస్థాన్‌లో సచిన్ పైలట్, అశోక్ గెహ్లాట్, హిమాచల్ ప్రదేశ్‌లో ప్రతిభా సింగ్,

మిగతాది 2 లో...



## కారు గుర్తు లేని సర్పంచ్ ఎన్నికల్లోనే 4 వేల స్థానాల్లో గెలిచాం

### ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలంటే రేవంత్ రెడ్డికి వణుకు అన్న హరీశ్

- పంచాయతీ ఎన్నికల్లో కూడా ముఖ్యమంత్రి ప్రచారం చేశారన్న హరీశ్ రావు
- 90 శాతం వరకు గెలవాల్సిన అధికార పార్టీ 64 శాతమే గెలిచింది


**తెలంగాణ, సందేశం టైమ్స్ :** గుర్తు లేని సర్పంచ్ ఎన్నికల్లోనే 4 వేలకు పైగా స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించిందని, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెడితే ప్రజలు బీఆర్ఎస్‌కే పట్టం కడతారని బీఆర్ఎస్

మిగతాది 2 లో...



## 'బాహుబలి' రాకెట్ ప్రయోగం విజయవంతంపై ఇస్రోకు ఏపీ గవర్నర్, సీఎం అభినందనలు

- శ్రీహరికోట నుంచి ప్రయోగించిన ఎల్వీఎం3-ఎం6 మిషన్ ఘన విజయం
- కక్ష్యలోకి చేరిన అత్యంత భారీ ఉపగ్రహంగా బ్లూబర్డ్ బ్లాక్-2 రికార్డు
- భారత వాణిజ్య అంతరిక్ష సామర్థ్యానికి అంతర్జాతీయ గుర్తింపు



**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :** శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈరోజు విజయవంతంగా ప్రయోగించిన ఎల్వీఎం3-ఎం6 మిషన్‌పై దేశవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. అత్యాధునిక కమ్యూనికేషన్ ఉపగ్రహమైన బ్లూబర్డ్ బ్లాక్-2ను కక్ష్యలోకి చేర్చిన ఈ ప్రయోగాన్ని భారత

మిగతాది 2 లో...

## హద్దులు దాటితే కఠిన చర్యలు

### ఈ నెల 31న రాత్రి 9 గంటల నుంచే డ్రంకెన్ డ్రైవ్‌పై స్పెషల్ డ్రైవ్ ఉంటుందన్న సజ్జనార్

- న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్న సీపీ
- ఈవెంట్‌లకు పోలీస్ అనుమతి, సీసీటీవీ ఏర్పాటు తప్పనిసరి అని వెల్లడి
- రాత్రి 10 గంటలకే లౌడ్ స్పీకర్లు, సౌండ్ సిస్టమ్‌లు క్లోజ్ చేయాలని ఆదేశాలు

**తెలంగాణ, సందేశం టైమ్స్ :** నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకునేలా చూడడానికి హైదరాబాద్ పోలీసులు సమాయత్తమవుతున్నారు. ఈ క్రమంలో న్యూ ఇయర్ ఈవెంట్లలో నిర్వాహకులు గానీ, ప్రజలు

మిగతాది 2 లో...



## ‘బాహుబలి’ రాకెట్ ప్రయోగం విజయవంతంపై ఇస్రోకు ఏపీ గవర్నర్, సీఎం అభినందనలు

అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శాస్త్రవేత్తలు విజయవంతం చేశారు. ఈ ఘన విజయంపై ఏపీ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. భారత భూభాగం నుంచి ఇప్పటివరకు ప్రయోగించిన అత్యంత భారీ ఉపగ్రహమిదేనని పేర్కొన్న ఆయన, ఈ మిషన్ దేశానికి మరో మైలురాయిగా నిలిచిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు కూడా ‘ఎక్స్’ వేదికగా ఇస్రో బృందాన్ని అభినందించారు. అత్యంత భారీ ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టడం ద్వారా భారత వాణిజ్య అంతరిక్ష సామర్థ్యం మరింత బలోపేతమైందన్నారు. ప్రపంచ స్థాయిలో విశ్వసనీయ లాంచ్ భాగస్వామిగా భారత్‌కు మరింత గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ, హెచ్‌ఆర్‌డీ శాఖ మంత్రి నారా లోకేశ్ కూడా ‘బాహుబలి’గా పేరుగాంచిన ఎల్వీఎం3 రాకెట్ విజయంపై శాస్త్రవేత్తలను ప్రశంసించారు. ఇది భారత వాణిజ్య ప్రయోగాల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఘట్టమని అన్నారు. ఇక వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కూడా ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలియజేశారు. ఈ విజయం భారత శాస్త్రీయ ప్రతిభకు నిదర్శనమని, దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు.

## హద్దులు దాటితే కఠిన చర్యలు

గానీ హద్దులు దాటినా లేక నిబంధనలు అతిక్రమించినా కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. “నిబంధనలు ఉల్లంఘిస్తే కొత్త సంవత్సరం సంతోషం లేకుండా పోతుంది” అంటూ ఆయన వార్నింగ్ ఇచ్చారు. న్యూ ఇయర్ సందర్భంగా నగరంలో నిర్వహించే పార్టీలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన విధి విధానాలపై సీపీ సజ్జనార్ క్షేత్రస్థాయి పోలీస్ సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఈవెంట్ జరిగే ప్రాంతంలో తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. అలాగే పార్టీల నిర్వహణకు ముందుగా పోలీస్ అనుమతిని తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి పొందాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించే వేడుకల్లో సౌండ్ సిస్టమ్‌లు, లౌడ్ స్పీకర్లు రాత్రి 10 గంటలకే పూర్తిగా నిలిపివేయాలని సీపీ స్పష్టం చేశారు. శబ్ద కాలుష్యంపై ఫిర్యాదులు వస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు, 15 షీ టీమ్స్ బృందాలను మఫ్టీలో రంగంలోకి దింపనున్నట్లు తెలిపారు. ఈ నెల 31 అర్ధరాత్రి నగరమంతటా డ్రంకెన్ డ్రైవ్‌పై ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు సీపీ సజ్జనార్ వెల్లడించారు. రాత్రి 9 గంటల నుంచే డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు ప్రారంభమవుతాయని, అన్ని ప్రధాన రహదారులు, జంక్షన్ల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రజలు ఆనందంగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని, అయితే చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని హైదరాబాద్ పోలీసులు కోరుతున్నారు.

## 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

మిషన్‌గా పరిగణించి, నీటి వనరుల సమర్థ వినియోగంపై దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు తెలిపారు. నీటి ఆడిట్ నిర్వహించాలని, వివాదాలకు తావులేకుండా చూడాలని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు సస్యశ్యామలంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ‘మేడ్ ఇన్ ఆంధ్ర’ బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించాలని, అరకు కాఫీ తరహాలో రాష్ట్ర ఉత్పత్తులకు నాణ్యతతో కూడిన గుర్తింపు తీసుకురావాలని సీఎం సూచించారు. రవాణా వ్యయాన్ని తగ్గించేందుకు లాజిస్టిక్స్ మాస్టర్ ప్లాన్, స్వచ్ఛాంధ్ర కోసం సర్క్యులర్ ఎకానమీ, సాంకేతికత వినియోగంతో పౌర సేవలను సులభతరం చేయడం వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం నూతన చైర్మన్ ముదునూరిని



ధర్మకర్త సభ్యులు సూర్య కుటుంబరావును మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ తూర్పుగోదావరి జిల్లా ప్రధానకార్యదర్శి శెట్టిపల్లి శివ నాగరాజు. సీనియర్ నాయకులు గంద్రోతు వీరగోవిందరావు.

**( సందేశం టైమ్స్ - ఆత్రేయపురం)** వాడపల్లి దేవస్థానం నూతన చైర్మన్ ముదునూరిని. ధర్మకర్త సభ్యులు సూర్య కుటుంబరావును మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ సీనియర్ నేతలు శెట్టిపల్లి. గంద్రోతు.కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రంమైన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం పరిధిలోని ఆత్రేయపురం మండలంలోని వాడపల్లి గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం నూతన చైర్మన్ గా ఎన్డియే కూటమి ప్రభుత్వంలో ఇటీవల నియమితులైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజుని ధర్మకర్తల మండలి సభ్యులుగా నూతనంగా నియమితులైన ఆత్రేయపురం గ్రామానికి చెందిన.బీజేపీ సీనియర్ నాయకులు శిష్టా సూర్య కుటుంబరావుని బుధవారం నాడు ఆత్రేయపురంలోని వారి స్వగృహాలు వద్ద బీజేపీ తూర్పుగోదావరి జిల్లా ప్రధానకార్యదర్శి శెట్టిపల్లి శివ నాగరాజు దంపతులు మర్యాద పూర్వకంగా కలిశారు వారి కుటుంబ సభ్యులతో పాటుగా బీజేపీ కొత్తపేట నియోజకవర్గం సీనియర్ నాయకులు గంద్రోతు వీరగోవిందరావు.విర్నాల రమణ బాబు. చేకూరి రమేష్ వర్మ. పార్టీ శ్రేణులు. ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు హిందూ బంధువులు. ప్రజా సేవకుడు అందరివాడు గంద్రోతు దుర్గా సురేష్ పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి దుస్వాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వెంకటరాజు. సూర్యకుటుంబరావు.వాడపల్లి లో ఈ నెల 29వ తేదీన ప్రజాప్రతినిధులు అధికారులు సమక్షంలో జరగనున్న ప్రమాణ స్వీకారం మహెూత్సవానికి కుటుంబ సమేతంగా రావాలని ఆహ్వానించారు.



# కారు గుర్తు లేని సర్పంచ్ ఎన్నికల్లోనే 4 వేల స్థానాల్లో గెలిచాం



సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రజలు కారు గుర్తుకు ఓటేస్తారనే భయం కాంగ్రెస్ పార్టీని పట్టుకుందని అన్నారు. ఎన్నికలు పెట్టాలంటేనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గజగజ వణుకుతున్నారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని సవాల్ విసిరారు. నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సర్పంచ్‌లు, వార్డు మెంబర్ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ దెబ్బకు రేవంత్ రెడ్డి ఎన్నికలంటేనే గజగజ వణుకుతున్నాడని ఎద్దేవా చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కాలికి బలపం కట్టుకుని తిరిగినా ఫలితం లేదని అన్నారు. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రచారం చేయరని, కానీ ఓడిపోతామనే భయంతో ఆయన ఊరూరా తిరిగాడని పేర్కొన్నారు. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి 90 శాతం, వీలైతే 100 శాతం విజయాలు వస్తాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి 64 శాతం ఫలితాలే వచ్చాయని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ 6 వేలకు పైగా సర్పంచ్?లు గెలిస్తే, బీఆర్ఎస్ 4 వేలకు పైగా గెలిచిందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో జిల్లా పరిషత్‌లు, 90 శాతం వరకు సర్పంచ్‌లు మనమే గెలిచామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ చచ్చిపోయిందనే రేవంత్ రెడ్డి నిద్రలో కూడా అదే పార్టీని కలవరిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ పేరు లేకుండా, కేసీఆర్ పేరు లేకుండా రేవంత్ రెడ్డి ఎప్పుడూ మాట్లాడలేదని వెల్లడించారు.

# ఇదే నా శపథం: రేవంత్ రెడ్డి



మిమ్మల్ని చీరి చింతాకు కడతారని హెచ్చరించారు. కేంద్రమంత్రిగా, ముఖ్యమంత్రిగా, రాష్ట్ర మంత్రిగా, తెలంగాణ సాధించిన అని చెప్పుకునే వ్యక్తిగా ఇలాంటి మాటలు మాట్లాడవచ్చా అని నిలదీశారు. మేం మాట్లాడాలనుకుంటే చాలా మాట్లాడుతామని, కానీ మర్యాద ఉండదని ఊరుకుంటున్నామని అన్నారు. మేం మాట్లాడటం మొదలు పెడితే మల్లన్న సాగర్‌లో దూకి చస్తావని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఇదేనా అని ధ్వజమెత్తారు. పాలమూరు ప్రాజెక్టును ఎండగట్టారని, ప్రాజెక్టులు ఏవీ పూర్తి చేయలేదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లు పాలమూరు ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. పదేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని మండిపడ్డారు. కేసీఆర్ వలస వచ్చి పాలమూరు ఎంపీ అయ్యారని అన్నారు. పగ సాధించడం మొదలు పెడితే రాష్ట్రానికి నష్టం జరుగుతుందని వదిలి పెట్టానని అన్నారు. నేను ప్రమాణం చేసినప్పుడే ఆయన కూలబడ్డారని, ఇంతకంటే పెద్ద శిక్ష ఏముంటుందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఫాంహౌస్‌ను బందీఖానాగా మార్చుకున్నారని, చర్లపల్లి, చంచల్‌గూడ జైలుకు పంపినా అదే పరిస్థితి ఉంటుందని అన్నారు. తాను నల్లమల నుంచి వచ్చి జెడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ తర్వాత ముఖ్యమంత్రిని అయ్యానని రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఏ అంశంపై అయినా చర్చించడానికి సిద్ధమని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా కేసీఆర్ వయస్సును గౌరవిస్తామని, ఈ నెల 29 నుంచి జరగబోయే సమావేశాలకు కేసీఆర్ వచ్చి సూచనలు చేయాలని అన్నారు. ఖాళీగా ఉన్నప్పుడు పార్టీ కార్యాలయానికి వచ్చి ప్రెస్‌మీట్‌లు పెట్టడం కాదని అన్నారు.

# టీటీడీలో అక్రమాలను వెలికితీస్తున్నాం



మహాపాపాలు జరిగాయని రాష్ట్ర కార్మిక, పరిశ్రమల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భక్తులు ఎంతో పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలు ఇప్పుడు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి దర్శనానికి దేశ, విదేశాల నుంచి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, వారి సౌకర్యాల విషయంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా నిర్లక్ష్యం వహించిందని జనార్ధన్ రెడ్డి విమర్శించారు. అప్పటి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పాత్రపై కూడా ఇప్పుడు ప్రజలకు స్పష్టత వస్తోందని, అయితే ఆ వ్యవహారాలు న్యాయస్థానాల పరిధిలో ఉన్నందున ఎక్కువగా మాట్లాడటం లేదని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుమలలో ప్రక్షాళన మొదలుపెట్టామని, ప్రసాదాలకు వాడే నెయ్యితో సహా అన్ని పదార్థాలను కఠినంగా పరీక్షించాకే వినియోగిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా ఏకాదశి రోజున ‘వైకుంఠం దర్శనం’ ద్వారా 90 శాతానికి పైగా సామాన్య భక్తులకు దర్శన భాగ్యం కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని మంత్రి పేర్కొన్నారు. అసలు దేవుడిపై నమ్మకం లేని వ్యక్తికి టీటీడీ లాంటి పవిత్ర సంస్థ బాధ్యతలు అప్పగించడమే గత ప్రభుత్వపు పెద్ద తప్పిదమని ప్రజలు భావిస్తున్నారన్నారు.

**కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు** గత ఆరు నెలలుగా కూటమి ప్రభుత్వ పనితీరుకు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోందని జనార్ధన్ రెడ్డి చెప్పారు. డీఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్ నియామకాలు చేపట్టామని, సీఐఐ సదస్సుల ద్వారా రాష్ట్రానికి వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు విశ్వసనీయ గమ్యస్థానంగా మారిందన్నారు. కొత్త పోర్టులు, ఐదు విమానాశ్రయాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు.

**ప్రతిపక్షం తీరు మారాలి** ప్రతిపక్ష నేతలు పెట్టుబడిదారులను భయపెట్టేలా మాట్లాడటం దురదృష్టకరమని, వారి బెదిరింపులకు ఎవరూ భయపడరని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలు వైసీపీని 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం చేసినా ఆ పార్టీ నేతలకు ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. అసెంబ్లీకి రాకుండా జీతాలు తీసుకోవడం కాదని, ప్రజా సమస్యలపై చర్చించేందుకు సభకు హాజరుకావాలని హితవు పలికారు. గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన ఆర్అండ్‌బీ శాఖను పునరుద్ధరించి, ఏడాదిలోనే రూ. 3000 కోట్ల విలువైన రహదారి పనులకు అనుమతులు ఇచ్చామని తెలిపారు. సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లను నిర్మించడమే లక్ష్యంగా పనులు వేగవంతం చేశామని, జూన్ చివరికల్లా పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రధాని అభ్యర్థిగా ప్రియాంక గాంధీ పేరు

సుఖ్వీందర్ సింగ్ సఖు, కర్ణాటకలో డీ.కే. శివకుమార్, సిద్ధరామయ్య ఇలా నేతల మధ్య గ్రూపులు ఉన్నాయని గుర్తు చేశారు. ఇప్పుడు జాతీయ స్థాయిలో రాహుల్ కాంగ్రెస్, ప్రియాంక కాంగ్రెస్ వర్గాలుగా చీలిపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రకటనలు రాహుల్ గాంధీపై విశ్వాసం లేనట్లుగా స్పష్టంగా తెలుస్తోందని అన్నారు. కొన్నిసార్లు శశిథరూర్, రాహుల్ గాంధీ ప్రకటనలతో విభేదిస్తారని, ఇమ్రాన్ మసూద్ ప్రియాంక గాంధీని ప్రధానమంత్రిగా ప్రతిపాదిస్తారని, ఆ తర్వాత వివరణ ఇస్తుంటారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నుంచి బహిష్కరించబడిన మహమ్మద్ మోక్విమ్ కూడా రాహుల్ గాంధీ నాయకత్వ సామర్థ్యాన్ని ప్రశ్నించారని గుర్తు చేశారు. ప్రియాంక గాంధీకి పార్టీలో మరింత కీలక పాత్ర ఇవ్వాలని ఆయన సూచించారని గుర్తు చేశారు. ప్రియాంక గాంధీ ప్రధానమంత్రి కావాలనే వ్యాఖ్యలకు రాబర్ట్ వాద్రా కూడా మద్దతు పలికారని, ఇది కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత సంక్షోభాన్ని వెల్లడిస్తోందని పూనవాలా అన్నారు. రాహుల్ గాంధీ సామర్థ్యంపై రాబర్ట్ వాద్రాకు నమ్మకం లేనట్లుగా ఉందని అన్నారు. రాహుల్ గాంధీకి ప్రజల్లోనే కాదు, సొంత పార్టీలో కూడా నమ్మకం లేకుండా పోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబ పార్టీ అని ఆయన విమర్శించారు. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షానవాజ్ హుస్సేన్ కూడా ఈ అంశంపై స్పందించారు. లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబంలో తేజ్ ప్రతాప్ యాదవ్, తేజస్వి యాదవ్ మధ్య విభేదాలు ఉన్నట్లే, కాంగ్రెస్‌లో రాహుల్, ప్రియాంక మధ్య విభేదాలు తలెత్తాయని అన్నారు. ప్రధానమంత్రి కావాలనే కలలు కనే హక్కు అందరికీ ఉంటుందని ఆయన అన్నారు. బీజేపీలో ఎవరైనా ప్రధానమంత్రి కావొచ్చని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రియాంక గాంధీ ప్రధాని కావాలని కలలు కనే హక్కు రాబర్ట్ వాద్రాకు ఉందని, కానీ రాబోయే 50 ఏళ్లు బీజేపీయే అధికారంలో ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాగా, కాంగ్రెస్ పార్టీ తరపున ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రియాంక గాంధీని ఎంపిక చేయాలని ఆ పార్టీ ఎంపీ ఇమ్రాన్ మసూద్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై రాబర్ట్ వాద్రా కూడా స్పందించారు. ప్రియాంక ప్రధాని కావాలని చాలాచోట్ల నుంచి డిమాండ్లు వస్తున్నాయని, తాను కూడా రాజకీయాల్లోకి రావాలని అందరూ కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రియాంక దృష్టి ప్రజా సమస్యలపైనే ఉందని ఆయన అన్నారు.



# క్రైస్తవులు పవిత్రంగా జరుపుకునే పండుగ క్రిస్మస్






**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 25డిసెంబర్** క్రైస్తవులకు ముఖ్యమైన పండుగ క్రిస్టమస్. యేసు క్రీస్తు పుట్టిన రోజును క్రైస్తవులు పండుగ చేసుకుంటారు. ఈ పండగ పర్వదిన సందర్భంగా జోగిపేట మున్సిపల్ పరిధిలోని ఆర్సి చర్చిలో 24వ తేదీ అర్ధరాత్రి యేసు క్రీస్తు జన్మించిన రోజును పురస్కరించుకొని ఆ చర్చి ప్రాంగణంలో ఉన్న క్రిస్టియన్లు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.మరునాడు డిసెంబరు 25న క్రిస్మస్ పండుగను అందరూ ఆనందోత్సాహాల మధ్య వేడుకగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జోగిపేట ఆర్సీ చర్చ్ పాస్టర్ ఫ్లొరెన్స్ మాట్లాడుతూ.. ఏసు క్రీస్తు జన్మదిన సందర్భంగా జరుపుకునే ఈ పండుగ ఎంతో పవిత్రమైనదని యేసు జన్మించి ఇప్పటికి రెండు వేల సంవత్సరాలు దాటిపోయినా ఆయనను కరుణారస మూర్తిగా, దయామూర్తిగా భావించి నిత్యం ప్రార్ధనలు చేస్తున్నారని ఆయన అన్నారు.

# నా గ్రామ ప్రజలతో.. క్రిస్టమస్ పండుగ జరుపుకోవడం నా అదృష్టం





**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 25డిసెంబర్ సంగారెడ్డి జిల్లా అందోల్ మండల్** నేరడిగుంట %-% మక్తగూడెం గ్రామంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ యాదవ్ పాల్గొని, క్రైస్తవ సోదరులతో కలిసి కేకు కట్ చేసి క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలియజేసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ప్రేమ, ఐక్యత, సౌహార్దానికి ప్రతీకగా స్వీట్లు పంపిణీ చేస్తూ, చినారుల ముఖంలో ఆనందాన్ని నింపి, ప్రతి కుటుంబంలో చిరునవ్వులు పూయించారు.అన్ని మతాల పండుగలను గ్రామ పండుగలుగా భావిస్తూ, సమిష్టి సంబరాలే గ్రామ బలమని చాటేలా ఈ క్రిస్మస్ వేడుకలు ఘనంగా సాగాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ.. క్రిస్టమస్ అంటే క్రిస్టియన్లకు పవిత్రమైన రోజు అని అన్నారు. క్రిస్టమస్ సందర్భంగా నా గ్రామ ప్రజలతో కలిసి క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.

# పెద్దారెడ్డిపేట్ లో క్రిస్మస్ వేడుకలకు హాజరైన కుమ్మరి లింగయ్య



**సందేశం టైమ్స్:- అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 25 సంగారెడ్డి జిల్లా** పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేట్ గ్రామం లో క్రిస్మస్ పండుగ సందర్భంగా యేసు ప్రభువుకు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి, ప్రాంత ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు, సమృద్ధి కలగాలని దైవ కృప కోరారు. చర్చిలలో స్వయంగా పాస్టర్లకు కేకులు అందజేసి, కేక్ కట్ చేసి క్రిస్మస్ గ్రీటింగ్స్ తెలియజేశారు. చర్చ్ పాస్టర్లు, నిర్వాహకులు, క్రైస్తవ సోదరి సోదరీమణులతో ఆత్మీయంగా మమేకమై క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రేమ, కరుణ, త్యాగం, ఐక్యత వంటి క్రిస్మస్ సందేశాలు సమాజంలో మరింత బలపడాలని, అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో కలిసి శాంతియుతంగా జీవించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులు కుమ్మరి లింగయ్య గారి భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని చర్చి పాస్టర్ దీవించారు.ఈ కార్యక్రమం లో నూతన సర్పంచ్ కుమ్మరి అనుసుజా (లింగయ్య )ఉప సర్పంచ్ శశికళ (మహేష్ బాబు )వార్డ్ నెంబర్ మల్లేష్, విజయ్ కుమార్ ల తో పాటు కొత్తగాడి భూమేష్,మిన్పూర్ దుర్గయ్య,కొత్తగాడి లక్ష్మయ్య, మిన్పూర్ లక్ష్మయ్య, రాయపాడు మల్లేశం, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆయన సన్నిధి పెంతుకోస్తు మినిస్ట్రీస్ వారి క్రిస్మస్ వేడుకలు ..



**శేరిలింగంపల్లి షాడో తెలంగాణ ప్రతినిధి..** శేరిలింగంపల్లి నియోజక వర్గం హాఫీజ్ పెట్ డివిజన్ అంబేద్కర్ నగర్ లో గల ఆయన సన్నిధి పెంతుకోస్తు మినిస్ట్రీస్ క్రిస్మస్ వేడుకలను పాస్టర్ ఇమ్మానియేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రార్ధన గీతాలతో యేసు క్రీస్తు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాస్టర్ ఇమ్మానియేల్ ప్రసంగించారు. యేసు క్రీస్తు ప్రభువు గురించి దాసులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన మార్గం ప్రేమ, దయ ,కరుణ లను కలిగి ఉండి తోటి వారి మేలు కోరి , క్షమా గుణం కలిగి ఉండాలనీ ఈ సందర్భంగా తెలిపారు అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమాల్లో సంఘ సభ్యులు బస్తివాసులు పాల్గొన్నారు.

# గుప్తనిధుల కోసం దయ్యాల బండపై రాత్రివేళ తవ్వకాలు

**గుర్తుతెలియని వ్యక్తుల చోరీపై గ్రామంలో కలకలం**




**వంగూరు మండలం / తిప్పారెడ్డిపల్లి, డిసెంబర్ 25 (సందేశం టైమ్స్):** వంగూరు మండలం తిప్పారెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రసిద్ధ దయ్యాల బండ వద్ద గుప్తనిధుల కోసం గుర్తుతెలియని వ్యక్తులు భారీ తవ్వకాలు నిర్వహించి నిధిని దొంగిలించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిన్న రాత్రి సమయంలో కొందరు వ్యక్తులు అక్కడికి చేరుకుని పెద్ద ఎత్తున తవ్వకాలు చేసినట్టు సమాచారం. ఈ విషయాన్ని చుట్టుపక్కల పొలాల్లో పనిచేస్తున్న రైతులు, మేకల కాపరులు, పశువుల కాపరులు గమనించి గ్రామస్థులకు తెలియజేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. తవ్విన గుంత చుట్టూ నిమ్మకాయలు, కొబ్బరికాయలు కొట్టిన ఆనవాళ్లు కనిపించడం గుప్తనిధుల కోసం తాంత్రిక పద్ధతులు పాటించినట్టు అనుమానాలకు తావిస్తోంది. దీంతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ ప్రాంతంలో గతంలో కూడా గుప్తనిధుల గురించి పుకార్లు ఉండటంతో, దీనిపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో అనుమానాస్పద కదలికలపై పోలీసులు నిఘా పెంచాలని ప్రజలు కోరుతున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులకు సమాచారం అందించామని గ్రామస్తులు తెలిపారు. పోలీసులు విచారణ చేపట్టి నిందితులను గుర్తించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




# యేసు క్రీస్తు బోధనలు మానవాళికి ఆదర్శనీయం..స్ఫూర్తిదాయకం

- ఘనంగా క్రిస్మస్ వేడుకలు..
- ఘన స్వాగతం పలికిన నిర్వహాకులు..
- వికలాంగులకు నిత్యావసర సరుకులు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన నీలం మధు





**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 25డిసెంబర్** శాంతి, సౌభ్రాతృత్వం, కరుణ, క్షమాగుణం నేర్పే క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆదర్శనీయం, అనుసరణీయమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.గురువారం క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని చిట్కుల్ పరిధిలోని బ్యూలా, ఎంవీ చర్చిలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని కేక్ కట్ చేసి, ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా నిర్వాహకులతో కలిసి వికలాంగులకు నిత్యావసర సరుకులు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడిగా ప్రజల మధ్యనే నడయాడి సమాజానికి శాంతి సందేశం అందించిన దయామయుడు యేసుక్రీస్తు అని కొనియాడారు.క్రీస్తు చూపిన శాంతి మార్గం సర్వ మానవాళికి స్ఫూర్తి దాయకమని, ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ ప్రేమ, జాలి, దయా గుణాలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో బ్యూలా చర్చి నిర్వాహకులు ప్రకాష్ రావు, రాజ్యలక్ష్మి, ఎంవీ చర్చి నిర్వాహకులు శ్రీమాన్, వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు రవి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ నారాయణ రెడ్డి, రజక సంఘం రాష్ట్ర నాయకులు సిహెచ్ వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు గోపాల్, రాజ్ కుమార్, గౌరి శంకర్, అనిల్, నిర్వాహకులు, క్రైస్తవ నాయంకులు,సోదర,సోదరీమంణులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు చర్చిలలో చీరల పంపిణీ..





**షాడో తెలంగాణ శేరిలింగంపల్లి :** మియాపూర్ డివిజన్ ప్రగతి ఎన్ క్లేవ్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ,సాయి బాలాజీ ఇన్ ఫ్రా అధినేత అట్టేపల్లి రాం ప్రభు స్వప్న ల 26 వ వివాహ వార్సికోత్సవ వేడుక సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ మెమరె చర్చ్, టేకు నరసింహ నగర్, ఎం.ఎ నగర్ లోనీ కల్వరి షారోన్ చర్చిలలో మహిళలకు చీరలను, నూతన సంవత్సర క్యాలెండర్ లను పంపిణీ చేశారు. అట్టేపల్లి రాంప్రభు తన కుటుంబ సభ్యులతో కలిసి పలు చర్చిలలో క్రిస్మస్ పర్వ దినం, క్రీస్తు జన్మదిన సందర్భంగా ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొన్నారు. పాస్టర్ లు ఫిలిప్స్, జాన్ రాజ్, సుకుమార్ మొదలగువారు అట్టేపల్లి రాంప్రభు స్వప్న దంపతులకు యేసు క్రీస్తు ప్రభువు వాక్యం ద్వారా ఆశీస్సులను అందించారు. ఈ సందర్భంగా అట్టేపల్లి రాంప్రభు మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా మా తండ్రి స్వర్గీయ అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ పేరుతో మా ఆధ్వర్యం లో ప్రభుత్వ పాఠశాల లో ఉచితంగా నోట్ బుక్ లు, నూతన సంవత్సర క్యాలండర్ లు పంపిణీ చేస్తున్నామని, ఆర్థిక ఇబ్బందులు ఉన్న విద్యార్థులకిద్దరికి ఫీజులు కట్టి, ట్రాన్స్ పోర్ట్ ఛార్జీలు కూడా చెల్లించి విద్యార్థులకి బాసట గా నిలుస్తూ మా సంస్థ సహాయం అందిస్తుందన్నారు. అప్పుడు మా పెళ్ళి చేసుకున్నప్పుడు క్రిస్మస్ పండుగ అని తెలియదని, ఇపుడు యాదృచ్ఛికంగా పండగ కలిసి రావడం అదృష్టంగా భావిస్తున్నా మని పేర్కొన్నారు . ఈ సంవత్సరం మా 26 వ వివాహ వార్సికోత్సవ సందర్భంగా చర్చిలలో మహిళలకి చీరలు, నూతన సంవత్సర క్యాలెండర్ లను పంపిణీ చేసి, సాటి వారికి సహాయం చేయాలనీ యేసు క్రీస్తు వారి స్పూర్తి తో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు సాయి బాలాజీ ఇన్ఫ్రా, అట్టే పల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అట్టేపల్లి పురుషోత్తం, శోభా రాణి, రాజశేఖర్, వినోద్, శ్రీకాంత్, పొన్నం సతీశ్, విశ్వేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ కల్వరి టెంపుల్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**శేరిలింగంపల్లి షాడో తెలంగాణ ప్రతినిధి..** క్రీస్తు జన్మ దిన సందర్భంగా మియాపూర్ లోని కల్వరి టెంపుల్ లో డిసెంబర్ 25వ తేదీన క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రాంతాలనుండి యేసు క్రీస్తు ఆరాధన కోసం టెంపుల్ వచ్చిన విశ్వాసుల కి నిర్వాహకులు సకల సౌకర్యాలు కల్పించారు. దైవజనులు బ్రదర్ సతీష్ కుమార్ దేవుని వాక్య ప్రసంగాల ముగ్దులు అయి వారి నేతృత్వంలో జరిగే కార్యక్రమాలకు హైదరాబాదు నగర ప్రజలు భారీగా రావడంతో కల్వరి టెంపుల్ లో జనాలు విపరీతంగా పెరిగిన, నిర్వాహకులు ప్రార్థన కార్యక్రమం లకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా విజయవంతంగా నిర్వహించారు. కల్వరి టెంపుల్ లో ఏసుక్రీస్తు ప్రార్ధనల కోసం టెంపుల్ వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీసులు గట్టి బందోబస్తు చేశారు.వివిధ జిల్లాల నుండి విశ్వాసులు ప్రార్ధనలు చేసి తిరిగి వారి స్వస్థలాలకు సంతోషంగా చేరుకున్నారు. బందోబస్తు కోసం రంగారెడ్డి జిల్లా పోలీసు యంత్రాంగం కల్వరి టెంపుల్ చుట్టుముట్టు కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.



# కంచె చేను మేస్తే !



- యదేచ్ఛగా ప్రభుత్వ భూమిలో చిల్ల కలప, జామాయిల్ తరలింపు
- తిమ్మపాలెంవీఆర్ఏ సహకారంతో చేతివాటం ప్రదర్శిస్తున్న మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ పై విమర్శలు వెల్లువ

**పొన్నలూరు, డిసెంబర్ 25 (సందేశం టైమ్స్):** కంచె చేను మేస్తున్న చందంగా అక్రమార్కులను అడ్డుకోవాల్సిన ప్రభుత్వ అధికారులే అక్రమార్కులకు కొమ్ముగాస్తున్నారు. వారి అండతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. ప్రస్తుతం పొన్నలూరు మండలంలోని చెరుకూరు రెవిన్యూ గ్రామం సర్వేనెంబర్ 787 లోని ప్రభుత్వ భూమిలో చిల్లకర్ర, జామాయిల్ కలప వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. అధికారుల చొరవతో ఎక్కడపడితే అక్కడ ప్రభుత్వ సంపదను అక్రమార్కులు యదేచ్ఛగా తరలించి విక్రయిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఈ తంతు బహిరంగంగా జరుగుతున్నప్పటికీ రెవిన్యూ అధికారులు తీసుకున్న చర్యలు శూన్యం. అక్రమార్కులకు తిమ్మపాలెం వీఆర్ఏ, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ సహకారం, అండదండలు పుష్కలంగా ఉండడంతో వారి ఆగడాలు నానాటికి పెరిగిపోతున్నాయి. అనేకమార్లు తహసీల్దార్ కు ఫిర్యాదు చేసినప్పటికీ ఏ ఒక్క వాహనాన్ని సీజ్ చేసిన దాఖలాలు లేవు, ఎటువంటి కేసులు నమోదు చేయకపోవడంతో అక్రమార్కులు మరింత చెలరేగిపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి ప్రభుత్వ భూములలో ఉన్న విలువైన సంపదను రక్షించాలని, అక్రమార్కులకు కొమ్ము కాస్తున్న తిమ్మపాలెం వీఆర్ఏ, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకోవాలని, పలువురు కోరుతున్నారు.

**పరిశీలించి చర్యలు చేపడతాం : వి.పుల్లారావు, తహసీల్దారు పొన్నలూరు**

తిమ్మపాలెం గ్రామంలోని ప్రభుత్వ భూమిలో జామాయిల్, చిల్లకర్ర తరలిస్తున్నారని ఫిర్యాదు చేశారు. పొన్నలూరు ఎస్సై కు లిఖిత పూర్వక ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి స్పందన లేదు. సమస్యను ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లి జాయింట్ కలెక్టర్ తో చర్చించి, పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

# గొప్ప విద్యా ప్రదాత బిజివేముల వీరారెడ్డి



**బద్వేలు, డిసెంబర్ 25 (సందేశం టైమ్స్):** బిజివేముల వీరారెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా గురువారం మైదుకూరు రోడ్డులోని వీరారెడ్డి ఘాట్ లో, నాలుగు రోడ్ల కూడలిలోని వీరారెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి లు మాట్లాడుతూ.. తాను చదువుకోకపోయినా విద్య విలువ తెలుసుకుని ఎన్నో విద్యాసంస్థలు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు అండగా నిలిచిన గొప్ప విద్యా ప్రదాత బిజివేముల వీరారెడ్డి' అని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లోనే ఒక తిరుగులేని నాయకుడిగా వీరారెడ్డి ఎదిగారని అన్నారు. రాష్ట్ర రాజ కీయాలలో తనకంటూ ప్రత్యేకతను చాటిన రాజ కీయ దురంధరుడు, విద్యా ప్రదాత దివంగత నేత బిజివేముల వీరారెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తామని అన్నారు. అలాగే భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, లీలా కైవల్యారెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# ప్రభుత్వాసుపత్రి డాక్టర్ల నిర్లక్ష్యానికి

## అధికార పార్టీ యువ నాయకుడు నిండు ప్రాణం బలి

- ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గా. సాక్షాత్తు శాసనసభ్యులు ఉండగా... అభివృద్ధికి నోచుకోని వైద్యం
- సకాలంలో వైద్యం అంది ఉంటే మల్లిఖార్జున ప్రాణం పోయేది కాదు అని బంధువుల ఆరోపణ



**ఉలవపాడు, డిసెంబర్ 25 (సందేశం టైమ్స్):** ఉలవపాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు బుధవారం నాడు ప్రభుత్వ ఆసుపత్రి మాజీ అభివృద్ధి కమిటీ చైర్మన్ ప్రస్తుత అధికార పార్టీ యువ నాయకుడు దార్ల మల్లికార్జున, గుండె నొప్పితో ఆసుపత్రికి వెళ్ళగా డాక్టర్లు ఎవరు లేక స్థాని ఆసుపత్రి సిబ్బంది ఎవరు పట్టించుకోకపోవడంతో ఒక ప్రైవేటు ఆర్ఎంపి వైద్యుడితో వైద్యం చేయించుకున్నాడు. తాత్కాలికంగా ఉపశమనం కలగడంతో ఇంటికి వెళ్లిన తరువాత మరలా అనారోగ్య సమస్య తలెత్తడంతో మరలా ప్రభుత్వాసుపత్రికి తోటి బంధువులు తీసుకువెళ్లారు. కానీ అప్పుడు కూడా డ్యూటీ డాక్టర్ లేకపోవడంతో సకాలంలో వైద్యం అందలేదు. దానితో మల్లిఖార్జున అకాల మరణానికి గురయ్యాడు. ఇది ఒక రకంగా సర్కారీ వైద్యుల వలన జరిగిన మరణం.. సాక్షాత్తు శాసనసభ్యులు అభివృద్ధి కమిటీ చైర్మన్ గా ఉండి సర్కారీ వైద్యం నత్తనడకన నడుస్తుండటంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజలకు సకాలంలో వైద్యం అందించి ప్రాణాలు కాపాడాల్సిన వైద్యులు ప్రజల ప్రాణాలతో ఎలా చలగాటం ఆడుతున్నారో అనడానికి మల్లిఖార్జున, మరణం ఒక నిదర్శనం.. ఒకనాడు అదే ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గా పనిచేసిన ప్రస్తుతం అధికారంలో ఉన్న అధికార పార్టీ నాయకుడికి వైద్యం అందించలేదంటే సామాన్య ప్రజలు ఎలాంటి అవస్థలు పడాల్సి వస్తుందో, వారి ప్రాణాలకు గ్యారెంటీ లేదని, సర్కారీ వైద్యుల పట్ల ప్రజల కు విరక్తి ఏర్పడుతుంది. శాసనసభ్యులు అధికార పార్టీ నాయకుడు ప్రాణాలకే రక్షణ కల్పించలేదంటే ఇంక సామాన్య ప్రజలకు ఎలాంటి రక్షణ కల్పిస్తాడు అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శాసనసభ్యుడు ప్రభుత్వాసుపత్రిని ప్రక్షాళన చేసి ప్రజల ప్రాణాలను కాపాడడంలో విఫలమవుతున్నాడని, పైరవీలకే పరిమితం అవుతున్నాడని, ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గా వ్యవహరించగా కరోనాకాలంలో ప్రజల ప్రాణాలను కాపాడడంలో, సకాలంలో ప్రజలకు వైద్యం అందించడంలో తీవ్రమైన కృషి చేశాడని, ఆ కృషి మంచి ఫలితాలను కూడా ఇచ్చిందని, అందుకు అప్పటి ఆసుపత్రి సూపరింటెండెంట్ గా పని చేసిన డాక్టర్ సతీష్ సేవలు కూడా తోడై మంచి ఫలితాలను ఇచ్చాయని, ఉలవపాడు ప్రభుత్వాసుపత్రికి ప్రజలు బారులు తీరారని, ప్రధానంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ప్రభుత్వాసుపత్రికి ఎంతో ఇష్టంగా వచ్చేవారని, ప్రజలు గత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటున్నారు. ప్రస్తుతం ఆసుపత్రి వైద్యం అందకపోవడం పట్ల, వైద్యులు ఉండకపోవడం పట్ల, ఆసుపత్రిలో వైద్యాన్ని పర్యవేక్షించడంలో శాసనసభ్యులు నిర్లక్ష్యం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా శాసనసభ్య లు పునరాలోచించి సొంత అధికార పార్టీ నాయకుడు ప్రాణం పోయిన విధంగా మరో ప్రాణం పోకుండా ప్రభుత్వాసుపత్రి వైద్యాన్ని ప్రక్షాళన చేయాలని, సామాన్యులకు వైద్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలు కోరుతున్నారు. కార్పొరేట్ ఆసుపత్రిల దోపిడీ నుండి ప్రజల ప్రాణాలు కాపాడాలని, సామాన్య ప్రజలకు సర్కారీ వైద్యాన్ని 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



మృతుడు మల్లిఖార్జున ఫైల్

# అనాధ మహిళకు సహాయం చేసి మానవత్వం చాటిన ఉపాధ్యాయుడు



**కాశినాయన,డిసెంబర్ 25 (సందేశం టైమ్స్):** కాశినాయన మండలం నరసాపురం గ్రామానికి చెందిన' మాయలూరి శ్రీదేవి' ఈమెకు ఆరు సంవత్సరాల నుంచి పక్షవాతంతో మంచానికి పరిమితమైంది. ఆమె భర్త మాయలూరి సంజీవరాయుడు గుండెపోటుతో ఏడు సంవత్సరాల కిందట మరణించడం జరిగింది. ఆమెకు ఇద్దరు కుమారులు వారు అనాధలుగా మారారు. వారిలో చిన్న కుమారుడు 'సంజీవ రాయుడు' ను మూలపల్లె పాఠశాల ఉపాధ్యాయుడు రెండు సంవత్సరాల నుంచి చదివించడం జరుగుతున్నది. ప్రస్తుతం చిన్న కుమారుడు కలసపాడు సాయిబాబా ఐటిఐ కాలేజీలో డీజిల్ మెకానికల్ గా ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. తన తల్లి చలి తీవ్రతతో అనారోగ్యంతో ఉందని కుమారుడు తెలపగా గురువారం రోజు మూలపల్లి పాఠశాల ఉపాధ్యాయుడు ఆమెకు దుప్పట్లు, స్వెటర్స్, చలి నుంచి కాపాడుకునేందుకు పట్టా, నైటీలు, కొన్ని నిత్యవసర సరుకులను మూలపల్లి పాఠశాల ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ఇదే ఉపాధ్యాయుడు ఆమెకు పూర్తి ఇంటి నిర్మాణాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఉపాధ్యాయుడు చేస్తున్న సేవలకు గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# బద్వేలు పట్టణం లో వస్త్ర దుకాణాల దోపిడీని అరికట్టాలి:ఏఐవైయఫ్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్





**బద్వేల్, డిసెంబర్ 25(సందేశం టైమ్స్):** బద్వేల్ పట్టణంలో వస్త్ర దుకాణ వ్యాపారస్తుల దోపిడీని అరికట్టాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైయఫ్ కడప జిల్లా అధ్యక్షులు పి.ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బద్వేల్ పట్టణంలో, బద్వేలు పరిసర ప్రాంతాల ప్రజలకు బద్వేలు అన్నిరకాలుగా అందుబాటులో ఉండటంతో పేద, మధ్యతరగతి ప్రజలు ఎక్కువమంది కూలి పనులు చేసుకుంటూ జీవనం చేస్తున్నారని, అయితే పండుగలు మొదలైతే చాలు వస్త్ర దుకాణాల వ్యాపారస్తులు పేద ప్రజలే టార్గెట్ గా తక్కువ ధరలో,కేజీ ల రూపంలో వస్త్రాలు తీసుకొని వచ్చి అధిక ధరలకు విక్రయిస్తూ పేదల నడ్డి విరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. క్రిస్మస్ మొదులుకొని, ఉగాది వరకు పూర్తిగా పండుగల సీజన్ అవడంతో ఈ సమయంలోనే వ్యాపారస్థులు 200 రూపాయలు విలువ చేసే ఒక వస్త్రం రూ.2 వేలకు అమ్ముతూ, అదేవిధంగా బద్వేల్ పట్టణంలో చాలా వస్త్ర దుకాణాల్లో ఫిక్సిడ్ రేట్లు పేరుతో వస్త్రాలు అమ్ముతున్నారని, బట్టలు ఫిక్సిడ్ రేట్లకు అమ్ముతూ, మన్నిక, నాణ్యత తక్కువ గల వస్త్రాలు సైతం అధికరేట్లకు అమ్ముతున్నారని, ఈ వస్త్ర దుకాణాల పైన క్లాత్ మర్చంట్ అధికారులు పరిశీలన లేకపోవడం వలన, అనుమతులు లేకుండా, వ్యాపారానికి సంబంధించి ఎలాంటి చట్టబద్ధమైన ఉత్తర్వులు లేకుండా, వ్యాపారాలు చేస్తున్న వస్త్ర దుకాణాలపై చర్యలు లేకపోవడంతో, వస్త్ర దుఖాణాల వ్యాపారస్తులు అధిక రేట్లకు వస్త్రాలను విక్రయిస్తూ, ఏదైనా సమస్య వచ్చి వస్త్రం వెనక్కి ఇస్తే డబ్బులు తిరిగి ఇవ్వమని ప్రజలను బెదిరిస్తున్నారని, ఇటువంటి వారి పైన, అదేవిధంగా ఫిక్సిడ్ రేట్ల పేరుతో ప్రజలను ఇబ్బంది పెడుతున్న వస్త్ర దుకాణాలపై జిల్లా క్లాత్ మర్చంట్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని, ఇటువంటి బట్టల షాపులను సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఏఐవైఎఫ్ ఏరియా అధ్యక్షులు రామకృష్ణ, బద్వేలు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మునిరత్నం, భరత్ పాల్గొన్నారు.



# మనుస్మృతిని దగ్ధం చేసిన స్మారక దినం సందర్భంగా ఐక్య పోరాటాలు

## అవసరం : నాయకుల పిలుపు




**మార్టూరు సందేశం టైమ్స్:** ఈ రోజు మార్టూరు గన్నవరం రోడ్ లో కుల నిర్మూలన వేదిక ఆధ్వర్యంలో డిసెంబర్ -25 మనుస్మృతి దహనం సందర్బంగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్త గా సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్ కేంద్ర కమిటీ సభ్యులు మహ్మద్ బాషా మాట్లాడుతూ..." దళిత, ఆదివాసీ, ముస్లిం మైనారిటీల వ్యతిరేకతో, ఆర్.ఎస్.ఎస్ కనుసన్నల్లో భారత వ్యవస్థ బందీ అయ్యింది. మను స్మృతి రాజ్యమేలుతున్న పాలనలో ప్రస్తుతం మనం ఉన్నాం. మనువు ఒక వ్యక్తి కాదు, అది ఒక సైదాంతిక భావజాలం, దీనికి వర్ణ-కుల వ్యవస్థ మూలము. దీనికి వ్యతిరేకంగా 1927 డిసెంబర్ 25న మనుస్మృతి ని దగ్ధం చేసి భారత యువతకు కనువిప్పు కలిగించారు. చరిత్రను మతకోణంలో చూడడం సరికాదని, 800 సంవత్సరాలు ముస్లిం పాలనలోనూ, 200 సంవత్సరాల బ్రిటిష్ వలసవాద పాలనలోనూ హిందూమతం ప్రమాదంలో పడలేదని, ఏ రాజు పాలనలో కూడా బ్రాహ్మణీయ సంస్కృతియే అధికారంలో కొనసాగిందని, ప్రజాస్వామ్యంలో మైనారిటీ కులాలు, మతాలు, పీడిత ప్రజల హక్కులు పరిరక్షించబడతాయని రూజ్ వెల్ట్ అన్నారు. దీనిని ఆధారంగా చేసుకొని అంబేద్కర్ రాజ్యాంగ రచనలో వారి హక్కులను పొందుపరిచారని చెప్పారు. సామాజిక న్యాయం ప్రజలకు జరగకపోతే రాజకీయ న్యాయం, అధికారంరాదని అంబేద్కర్ గారు పేర్కొన్నారు. కావున దళిత, మైనారిటీ, పీడిత ప్రజలు మనువాదానికి వ్యతిరేకంగా పోరాడినప్పుడు మాత్రమే వారికి న్యాయం జరుగుతుందని, వ్యవస్థ ప్రజాస్వామ్యంగా నడుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ జిల్లా అధ్యక్షులు గాలి. సంగీతరావు, మైలా. చిన్న నాగేశ్వరరావు అంబేద్కర్ జ్ఞాన సొసైటీ అధ్యక్షులు, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టిమాల. కాంతారావు, కుల నిర్మూలన ఉద్యమం నాయకులు వలిఖాన్, మధార్ సా, ఏసురత్నం, తదితరులు పాల్గొన్నారు

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times3-82, Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508206Gmail : sandeshamtimes@gmail.comWebsite: https://sandeshamtimes.comPublisher : MADDINENI NAGESWARA RAOAddress104, HILLS APARTMENT, Press (Name & Address)SUNDAY PRINTING PRESS3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH-522006